# It was pre-planned, barbaric: Top cop on Meerpet pressure cooker murder

**EXPRESS NEWS SERVICE**
@ Hyderabad

TWELVE days after the heinous Meerpet murder, Rachakonda Police Commissioner (CP) Sudheer Babu confirmed on Tuesday that Gurumurthy, a former army jawan, had premeditatedly and brutally killed his wife, Putta Venkata Madhavi, on January 16.

The police said that the accused revealed the sordid details to an uncle of Madhavi on Tuesday morning. As part of his plan, Gurumurthy sent his children to his sister's house before committing the crime. The CP said that the accused started an argument with Madhavi on purpose, during which he smashed her head against the wall. After she collapsed, he strangled her to death.

He then dismembered her and boiled the body parts on a stove, while keeping the windows of the house open. Later, he used a roller and stone to grind the flesh and bones into small pieces and powder. Gurumurthy then flushed the heated water and other waste, while small bones, ashes and other remnants were put in a paint bucket and dumped in Jillelaguda lake.



The accused then cleaned the house and brought his kids back. The kids also noticed a foul smell in the house.

When initially questioned by the police, the accused tried to mislead the investigation. However, the police reconstructed the crime scene and collected evidence, including the bucket used to transport Madhavi's remains to the lake.

"We will try to ensure swift conviction in this case. The investigation is progressing rapidly, and we will file the chargesheet soon," stated the CP.

The police seized 16 items, including the victim's clothes and evidence from the kitchen and washroom. Pieces of bones and other remnants were also recovered from Jillelaguda Lake.

Sudheer Babu stated, "We have gathered sufficient evidence to prove this case in court. The case represents an ultimate stature of barbaric and inhumane behaviour, with the accused showing no remorse for his actions."

The case, initially registered as a missing complaint at the Meerpet PS on January 18, has now been altered as murder. The police invoked Sections 103 (1), 238 and 85 of BNS.

# Man formally arrested for murder

**PRIYA RATHNAM I DC**
HYDERABAD, JAN. 28

The Rachakonda police on Tuesday formally arrested ex-armyman P. Gurumurthy for the murder of his wife Venkata Madhavi in a case that attracted national attention for its brutality.

Rachakonda police commissioner G. Sudheer Babu said Gurumurthy, who displayed no remorse, was arrested on the basis of technical evidence, forensic analysis, and a detailed examination of CCTV footage.

Key to breaking the case was the discovery that the victim had not left her home, after she was seen entering the premises with her husband on the night of January 16.

Sudheer Babu said that after an argument, Gurumurthy had slapped his wife, causing her to fall and lose consciousness.

# Meerpet murder: Accused took 9 hrs to chop wife's body

CITY BUREAU
Hyderabad

It took nearly nine long hours for Guru Murthy, the ex-serviceman, to chop the body of his wife, Venkata Madhavi (35), into pieces and then dispose of it in their house in Meerpet.

Announcing Guru Murthy's arrest in the murder case, Rachakonda Police Commissioner G Sudheer Babu on Tuesday said it was the most gruesome murder case he had seen in his service. The suspect had no remorse for his act.

He said Guru Murthy returned home with his wife after leaving their two children at his in-laws' house on January 15. The next morning, he picked up an argument and slapped Venkata Madhavi, due to which she hit against the wall and collapsed on the floor."He strangled her to death and then decided to cover up the murder without leaving any traces of evidence.

**The suspect crushed the bones with a stone roller and then flushed them down the toilet, says Rachakonda CP**

Using a kitchen knife, he chopped her hands and legs into smaller pieces and placed in a bucket. He then heated water using an immersible water heater, boiled the parts, and later burnt them on the single burner gas stove," he said.

The suspect then crushed the bones with a stone roller and then flushed them down the toilet. The bone pieces were kept in the trash bin, to be disposed of later. "It took him about nine hours from 10 am to 6 pm to complete the chopping, boiling, burning and grinding process and disposing body," the CP said.

(SEE PAGE 2)

# Meerpet murder: Accused took 9 hrs to chop wife's body

"He then cleaned the bathroom using detergent and phenyl to remove any traces of evidence. To minimise the foul smell while burning, he kept the doors and kitchen windows open," he further said. After disposing the body, Guru Murthy brought back the children and slept in the house.

Initially, the Meerpet police had booked a woman missing case and investigated. Upon examining the CCTV footage near the couple's house, there was no evidence of Venkata Madhavi going outside. Over suspicion, Guru Murthy was taken into custody and he confessed to the killing. The police seized a total of 16 materials used by the suspect including a stove, knife, roller and stone, water heater, mobile phone, detergent, room freshener, acid bottle and bucket.

# పోలీసులే నివ్వెరపోయేలా హత్య..

**మీర్‌పేట హత్య కేసుపై రాచకొండ సీపీ సుధీర్‌బాబు**

**కుటుంబ కలహాలతోనే పాశవికంగా భార్య హత్య**

- భార్య తలను గోడకేసి బాది, గొంతు నులిమి చంపి.. చేతులు, కాళ్లు, తల నరికిన మాజీ జవాన్ గురుమూర్తి
- శరీర భాగాలను వాటర్ హీటర్‌తో ఉడకబెట్టి.. గ్యాస్ స్టవ్ మీద కాల్చి, రోట్లో దంచి జిల్లెలగూడ చెరువులో పారబోత
- సాంకేతిక ఆధారాలతో నిందితుడిని పట్టుకున్న పోలీసులు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మీర్ పేట హత్య కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. భార్యను అత్యంత కిరాతకంగా చంపి, ముక్కలుగా నరికి చెరువులో పడేసిన మాజీ ఆర్మీ జవాన్ గురుమూర్తి అరెస్టు, కేసు వివరాలను మంగళవారం రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు మీడియాకు వెల్లడించారు.

**పక్కా ప్లాన్‌తోనే..**

ప్రకాశం జిల్లా జేపీ చెరువు గ్రామానికి చెందిన గురుమూర్తి, వెంకట మాధవి (35) దంపతులు తమ ఇద్దరు పిల్లలతో ఐదేళ్ల నుంచి జిల్లెలగూడ న్యూ వేంకటేశ్వర కాలనీలో అద్దెకు ఉంటున్నారు. గురుమూర్తి కంచన్‌బాగ్‌లోని డీఆర్‌డీఓలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. భార్యాభర్త మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. దీంతో ఆమెను ఎలాగైనా హత్యచేయాలని పథకం వేసిన గురుమూర్తి.. సంక్రాంతి సందర్భంగా ఈ నెల 14న భార్యా పిల్లలను తీసుకొని బడంగ్‌పేటలోని తన సోదరి సుజాత ఇంటికి వెళ్లాడు. పిల్లలను అక్కడే వదిలేసి అదే రాత్రి భార్యతో కలిసి తన ఇంటికి తిరిగి వచ్చేశాడు. మర్నాడు ఉదయం మళ్లీ సోదరి ఇంటికి వెళ్లి రాత్రి వరకూ అక్కడే గడిపారు. పిల్లలను మళ్లీ అక్కడే ఉంచేసి రాత్రి 10 గంటలకు ఇద్దరూ ఇంటికి వచ్చారు. పథకం ప్రకారం 16న ఉదయం 8 గంటలకు భార్యతో వాగ్వాదానికి దిగి, ఆమె తలను గోడకేసి బలంగా బాదాడు. దీంతో ఆమె స్పృహ తప్పి పడిపోయింది. ఆ



విలేకరులతో మాట్లాడుతున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

తర్వాత ఆమె గొంతు నులిమి చంపేశాడు. మృతదేహాన్ని బాత్‌రూమ్‌లోకి తీసుకెళ్లి వివస్త్రను చేసి, మళ్లీ శవాన్ని బెడ్ రూమ్‌లోకి తీసుకెళ్లి బెడ్‌పై పడేశాడు. పదునైన కత్తితో ముందుగా వెంకట మాధవి రెండు భుజాలు నరికాడు. తర్వాత కాళ్లు కోశాడు. కాళ్లు, చేతులను చిన్న ముక్కలుగా చేసి బకెట్‌లో వాటర్ హీటర్‌తో ఉడకబెట్టాడు. తర్వాత వాటిని బయటికి తీసి, సింగిల్ బర్నల్ గ్యాస్ స్టవ్ మీద బాగా కాల్చాడు. కాలిన ముక్కలను రోలులో వేసి పొడిగా దంచాడు. ఎముకల పొడి, చిన్న చిన్న మాంసం ముద్దలను టాయిలెట్‌లో వేసి ఫ్లష్ చేశాడు. చిన్న శరీర అవశేషాలను తర్వాత పారవేసేందుకు వీలుగా ఇంట్లోని చెత్త డబ్బాలో వేశాడు. మిగిలిన మృతదేహాన్ని విడతల వారీగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జిల్లెలగూడ చెరువులో పడేశాడు. శరీర భాగాలను కాల్చుతున్నప్పుడు వాసన రాకుండా ఇంటి తలుపులు, కిటికీలు తెరిచి పెట్టాడు. బాత్‌రూమ్, ఇంట్లో రక్తం మరకలు, దుర్వాసన పోయేందుకు డిటర్జెంట్, ఫినాయిల్‌తో శుభ్రం చేశాడు.

**ఏమీ తెలియనట్లుగా మిస్సింగ్ కేసు..**

పండుగ తర్వాత ఇంటికొచ్చిన పిల్లలను నమ్మించేందుకు గురుమూర్తి ముందుగానే ఓ కట్టుకథను తయారుచేసుకున్నాడు. అమ్మ ఏదని పిల్లలు అడిగితే బయటికి వెళ్లిందని చెప్పాడు. తనకు చెప్పకుండా మాధవి ఇంట్లో నుంచి వెళ్లిపోయిందని అత్త కుప్పాల సుబ్బమ్మకు తెలిపాడు. ఆమెతో కలిసి 18న మీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి మిస్సింగ్ కేసు పెట్టాడు.



గురుమూర్తి నివాసం ఉన్న ఇంట్లో సీన్ రీకన్‌స్ట్రక్షన్

**ఎలా చిక్కాడంటే..**

కేసు నమోదు చేసుకున్న పోలీసులు గురుమూర్తి అపార్ట్‌మెంట్‌లోని సీసీటీవీ ఫుటేజీను పరిశీలించారు. 15వ తేదీన రాత్రి 10:41 గంటలకు గురుమూర్తి, భార్య మాధవి ఇద్దరూ కలిసి ఇంటి లోపలికి వెళ్లడం గమనించారు. ఆ తర్వాత మాధవి బయటికి వెళ్లినట్లు సీసీటీవీ ఫుటేజ్‌లో నమోదు కాలేదు. దీంతో గురుమూర్తే ఇంట్లో భార్యను హత్య చేసి ఉంటాడని పోలీసులు ఓనిర్ధారణకు వచ్చారు. దీంతో వారు తమదైన పద్ధతిలో విచారించే సరికి భార్యను తానే హత్య చేసినట్లు నేరం ఒప్పుకున్నాడు. నిందితుడి ఇంట్లో నుంచి స్టవ్, కత్తి, రోలు, పాత్రం, బకెట్, వాటర్ హీటర్, హత్య సమయంలో వెంకటమాధవి ధరించిన దుస్తులు, ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్లు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

**గురుమూర్తిలో ఏమాత్రం పశ్చాత్తాపం లేదు**

భార్యను పాశవికంగా హత్య చేశానన్న పశ్చాత్తాపం గురుమూర్తిలో కనిపించలేదు. భార్య పొట్టిగా ఉండటంతో సులువుగా ముక్కలు చేశానని ఒప్పుకున్నాడు. విచారణలో పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశాడు. కానీ, సాంకేతిక ఆధారాలు, సీన్ రీ–కన్‌స్ట్రక్షన్‌తో ఆధారాలతో సహా దొరికిపోయాడు. మనిషిని ఇంత క్రూరంగా చంపుతారా? అని మేమే నివ్వెరపోయాం.

– జీ సుధీర్‌బాబు, రాచకొండ పోలీస్ కమిషనర్

# నా సర్వీస్‌లో ఇలాంటి కేసు చూడలేదు

**మీర్‌పేట హత్య కేసులో నిందితుని అరెస్ట్**

- ఇంట్లో గొడవల కారణంగా భార్య హత్య
- నిందితుడిలో కనపడని పశ్చాత్తాపం
- ఇంత క్రూరంగా మనిషిని చంపుతారా..: రాచకొండ సీపీ సుధీర్‌బాబు ప్రెస్‌మీట్

నవతెలంగాణ-హయత్ నగర్

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మీర్‌పేట హత్యకేసులో నిందితుడు గురుమూర్తిని పోలీసులు మంగళవారం మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఒక మనిషిని ఇంత క్రూరంగా చంపుతారా.. మేమే నివ్వెరపోయామని సీపీ అన్నారు. భార్యను ఇంత దారుణంగా చంపిన గురుమూర్తిలో ఎలాంటి పశ్చాత్తాపమూ కనిపించలేదన్నారు. మీర్‌పేట పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసును ఛేదించిన తీరును రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు మంగళవారం ఎల్బీ నగర్ సీపీ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో



వెల్లడించారు.

బాలాపూర్ మండలంలోని జిల్లెలగూడలో పుట్ట వెంకటమాధవి, గురుమూర్తి దంపతులు నివాసమున్నారు. వారికి ఇద్దరు సంతానం. మాధవి స్వస్థలం ప్రకాశం జిల్లా, రాచర్ల మండలం, జెల్లీవారి పుల్లెల చెరువు గ్రామం. గురుమూర్తి ఆర్మీలో 15 సంవత్సరాలు జవాన్‌గా పనిచేసి రిటైర్ అయ్యాడు. ప్రస్తుతం ప్రయివేటు సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 15న సంక్రాంతికి బాలాపూర్ మండల పరిధిలో ఉండే మాధవి బంధువుల ఇంటికి పిల్లలను తీసుకుని వెళ్లారు. పిల్లలను అక్కడే వదిలేసిన భార్యాభర్తలు ఇంటికి వచ్చారు. 16న ఉదయం భార్యతో గురుమూర్తి అకారణంగా గొడవకు దిగాడు. ఈ క్రమంలో మాధవి తలను గోడకేసి బాదడంతో ఆమె కింద పడిపోయింది. ఆ తర్వాత గొంతు నులిమి చంపేశాడు. అనంతరం ఇంట్లో ఉన్న కత్తితో మృతదేహాన్ని ముక్కలు చేసి వాటర్ హీటర్‌తో నీళ్లు మరిగించి శరీర భాగాలను అందులో ఉడకబెట్టాడు. ఆ తర్వాత గ్యాస్ పొయ్యిపై పెట్టి కాల్చాడు. మరలా రోకలితో పొడి చేశాడు. ఈ ప్రక్రియ అంతా ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పూర్తి చేశాడు. పోలీసులకు ఎలాంటి ఆధారాలూ లభించకుండా ఆ పొడిని బకెట్‌లో వేసుకుని తీసుకెళ్లి జిల్లేలగూడ పెద్ద చెరువులో పడేశాడు.

**సీసీ కెమెరాల ద్వారా చిక్కాడు**

పండుగ కావడం వల్ల హత్య సమయంలో ఆ ఇంట్లో ఎవరూ లేరు. దాంతో నిందితుడు చేసిందంతా ఎవరికీ తెలియలేదని సీపీ చెప్పారు. భార్యను హత్య చేశాక ఇల్లంతా శుభ్రం చేసి, పిల్లలను ఇంటికి తీసుకొచ్చాడని తెలిపారు. అమ్మ ఎక్కడ అని అడగ్గా.. బయటకు వెళ్లిందని పిల్లలకు గురుమూర్తి చెప్పాడు. రెండ్రోజుల తర్వాత మృతురాలి తల్లిదండ్రులు వచ్చి అడిగితే మిస్సింగ్ అయిందని మీర్‌పేటలో అత్తతో వెళ్లి ఫిర్యాదు చేశాడు. అయితే, విచారణలో భాగంగా సీసీ కెమెరాలను పరిశీలిస్తే కొన్ని అనుమానాలు వచ్చాయని, దాంతో సీన్ రీ కన్‌స్ట్రక్షన్‌లో అతన్ని అదుపులోకి తీసుకుని విచారించామని వివరించారు. పోలీసులను కూడా తప్పుదోవ పట్టించాడని, నిందితుడి మేనమామకు అన్ని విషయాలూ తెలిపాడని అన్నారు. ఆధారాల కోసం పోలీసులు తీవ్రంగా శ్రమించారని, సాంకేతిక పరిజ్ఞానంతో కొన్ని ప్రాథమిక ఆధారాలను సేకరించి, గురుమూర్తిని మంగళవారం అరెస్టు చేసినట్టు సీపీ తెలిపారు. ఇంట్లో కత్తి, రోలర్, బకెట్, వాటర్ హీటర్, రెండు సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇది క్షణికావేశంలో చేసిన హత్యకాదు.. పథకం ప్రకారమే చేసినట్టు గుర్తించామని సీపీ తెలిపారు. భార్యను ఇంత దారుణంగా హత్యచేసిన నిందితుడిలో ఎలాంటి పశ్చాత్తాపమూ కనిపించడం లేదన్నారు. ఈ సమావేశంలో ఎల్బి నగర్ జోన్ డీసీపీ ప్రవీణ్ కుమార్, అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు, వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి, మీర్‌పేట ఇన్‌స్పెక్టర్ నాగరాజు తదితరులు ఉన్నారు.

# వీడో క్రూరమృగ మూర్తి!

- పోలీసు చరిత్రలోనే ఇలాంటి మర్డర్‌ను చూడలేదన్న రాచకొండ సీపీ సుధీర్ బాబు
- భార్యను తలపై బాది.. గొంతు నులిమి హత్య
- శిక్ష నుంచి తప్పించుకునేందుకు స్కెచ్
- భార్య శరీరాన్ని ముక్కలుగా కోసి.. వేడి నీటిలో ఉడికించి... గ్రైండర్‌లో వేసి.. శరీర భాగాల్ని పొడిచేసి... చెరువులో కలిపిన భర్త గురుమూర్తి
- దుర్వాసన రాకుండా యాసిడ్, ఫినాయిల్, సర్ఫ్‌తో శుభ్రం
- దారుణాన్ని పట్టించిన సీసీ కెమెరా



**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** కట్టుకున్న భార్యను కిరాతకంగా చంపేశాడు. శరీరాన్ని ముక్కలు చేశాడు.. గ్రైండర్‌లో వేసి ముద్ద చేశాడు.. ఎండబెట్టాడు.. ఆ పొడిని చెరువులో కలిపి చేతులుదులుపుకున్నాడు.. ఇదంతా సంక్రాంతి పండుగ రోజుల్లోనే చేశాడు. ఏమీ ఎరగనట్టు... తన భార్య కన్పించడం లేదంటూ అత్తమామలతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సూక్ష్మదర్శిని సినిమా తరహాలో నేరానికి పాల్పడ్డ నిందితుడు చివరకు పోలీసులకు పట్టుబడ్డాడు. అయినా ఏమాత్రం పశ్చాత్తాపం లేని అతడిని చూసి పోలీసులు అవాక్కవుతున్నారు. సాక్ష్యాలు లేకుండా చేసిన ఆ నిందితుడు మాజీ సైనికోద్యోగి. ఇలాంటి కేసు ఇంతవరకూ చూడలేదని సాక్షాత్తు రాచకొండ సీపీ సుధీర్‌బాబు చెప్పారంటే.. నేరగాడు ఎంత క్రూరంగా వ్యవహరించాడో అర్థమవుతుంది. ఈ కేసు వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జిల్లెలగూడ వెంకటేశ్వర కాలనీలో పుట్టా గురుమూర్తి, వెంకటమాధవి దంపతులు ఇద్దరు పిల్లలతో కలిసి ఎంతోకాలంగా నివాసముంటున్నారు. వృత్తిరీత్యా వెంకట మాధవి భర్త గురుమూర్తి మాజీ సైనికోద్యోగి. ప్రస్తుతం డీఆర్‌డీఎల్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. అయితే కొంతకాలంగా భార్య వెంకట మాధవి, భర్త గురుమూర్తి మధ్య మనస్పర్థలతో తరచుగా గొడవలు జరుగుతున్నాయి. ఇటీవల వారి మధ్య గొడవలు మరింత ఎక్కువ కావడంతో ఎలాగైనా తన భార్య వెంకటమాధవిని చంపాలని ఆమె భర్త గురుమూర్తి నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో 8వ పేజీలో...

# వీడో క్రూరమృగ మూర్తి

(మూడవ పేజీ తరువాయి)

నే సంక్రాంతి సెలవుల సందర్భంగా తన భార్యను చంపాలనుకుని ముందే పథకం రచించి, ఎవరూ ఊహించని రీతిలో పోలీసులు సైతం ఎప్పుడూ చూడలేని విధంగా అత్యంత దారుణంగా, కిరాతకంగా చంపేశాడు. నిందితుడిని సాంకేతిక, శాస్త్రీయ ఆధారాలు, గురుమూర్తి వెల్లడించిన వాంగ్మూలాన్ని పరిగణనలోకి తీసుకొని, నిందితుడిగా నిర్ధారించిన పోలీసులు గురు మూర్తిని అరెస్టు చేశారు. మంగళవారం ఎల్బీనగర్ రాచకొండ పోలీస్ కమిషనర్ క్యాంపు కార్యాలయంలో సీపీ సుధీర్‌బాబు వివరాలను వెల్లడించారు.

## అతి క్రూరంగా చంపి

ఎంతోకాలంగా భార్యాభర్తల మధ్య సాగుతున్న గొడవలతో, ఎలాగైనా మాధవిని హత్య చేయాలని భర్త గురుమూర్తి నిర్ణయించుకున్నాడు. ఈ నేపథ్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా 14న భార్యాపిల్లలను తీసుకుని బడంగ్‌పేట్‌లో ఉంటున్న తన సోదరి ఇంటికి గురుమూర్తి వెళ్లాడు. పిల్లలను అక్కడే వదిలేశాడు. 15వ తేదీ రోజు కూడా మరోసారి సోదరి ఇంటికి వెళ్లాడు. పిల్లలను అక్కడే ఉండగా, 16న ఉదయం 8 గంటలకు నిద్ర లేస్తుండగానే భార్య వెంకటమాధవితో గొడవపడి ఆమెను కొట్టాడు. దీంతో ఆమె తల గోడకు తగిలి స్పృహ కోల్పోయింది. ఆ తర్వాత టవల్‌తో గొంతు నులిమి చంపేశాడు. అనంతరం తన భార్య వెంకట మాధవి చనిపోయిందని నిర్ధారించుకున్న భర్త గురుమూర్తి, హత్య కేసు నుంచి బయట పడేందుకు ఎవరూ ఊహించని రీతిలో స్కెచ్ వేశాడు. చనిపోయిన భార్య వెంకటమాధవి డెడ్ బాడీని ముందుగా బాత్ రూమ్‌లోకి తీసుకెళ్లి, అక్కడ ఆమె శరీర భాగాలను కాళ్లు, చేతులు, మొండెం, తల, ఇతర భాగాలను ఒక్కొక్కటిగా వేరు చేశాడు. చిన్న చిన్న భాగాలుగా చేసి ఆ తర్వాత వాటర్ హీటర్‌తో మృతదేహం నుంచి వేరుచేసిన ముక్కలను మరిగించి, ఎముకలను రోలుతో పౌడర్‌గా మార్చాడు. ఉడికిన ముక్కలను కాల్చేశాడు. వాటన్నింటిని కమోడ్‌లో వేసి ఫ్లష్ చేశాడు. ఆ తర్వాత కొద్దిగా ఉన్న ఎముకల పౌడర్‌ను ఓ పెయింట్ డబ్బాలో పెట్టాడు. దుర్వాసన రాకుండా డోర్లు, కిటికీలను తెరిచి పెట్టడంతో పాటు బాత్‌రూమ్‌ను ఫినాయిల్, ఇంకా ఇతర రసాయనాలతో కడిగేశాడు. ఆ తర్వాత శరీర భాగాల పొడిని బడంగ్‌పేట చెరువులో పడేశాడు.

## ఏమీ తెలియనట్లుగా మిస్సింగ్ ఫిర్యాదు

భార్యను కిరాతకంగా హత్యచేసి చెరువులో పడేసిన అనంతరం అమ్మ ఏదంటూ నిందితుడు గురుమూర్తి పిల్లల ముందు నటించాడు. పిల్లలు ఇంటికి వచ్చినా అమ్మ ఏది అని అడిగితే కనిపించడం లేదని చెప్పాడు. వెంకటమాధవి తల్లితో కలిసి భార్య కనపడటం లేదని, ఈ నెల 18న మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వెంకట మాధవి తల్లి ఫిర్యాదు ఇచ్చిన తర్వాత దర్యాప్తును ప్రారంభించిన పోలీసులు గురుమూర్తి అద్దెకు ఉంటున్న ఇంటి సీసీ కెమెరాలను పరిశీలించారు. అందులో ఈ నెల 15న భర్తతో కలిసి ఇంట్లోకి వెళ్లిన వెంకటమాధవి మళ్లీ బయటకు వచ్చిన దాఖలాలు కనపడలేదు. దీంతో అనుమానం వచ్చి గురుమూర్తిని అదుపులోకి తీసుకుని విచారించగా వెంకటమాధవిని పశ్చాత్తాపం లేకుండా అతిక్రూరంగా చంపేశాడని తేలింది. గురుమూర్తి వాంగ్మూలంతో పాటు శాస్త్రీయంగా, సాంకేతికంగా సేకరించిన ఆధారాలతో వెంకట మాధవి హత్యను ధృవీకరించుకున్న పోలీసులు మిస్సింగ్ కేసు నుంచి మర్డర్ కేసుగా మార్చి గురుమూర్తిని పోలీసులు మంగళవారం అరెసు చేశారు.

## హత్యకు ఉపయోగించిన ఆయుధాలు సీజ్

వెంకటమాధవిని హత్యచేసిన తర్వాత శరీరాన్ని ముక్కలుగా చేసేందుకు గురుమూర్తి ఉపయోగించిన ఆయుధాలతో పాటు ఇతర సామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల విచారణలో తాను హత్యకు ఉపయోగించిన ఆయుధాలను నిందితుడు చెప్పాడు. స్టౌవ్, కత్తి, శరీరభాగాలను కోసేందుకు చెక్క మొద్దు, రోకలి బండ, బకెట్, వెంకటమాధవి బట్టలు, గురుమూర్తి వేసుకున్న షార్ట్, ఫినాయిల్ బాటిల్, రూమ్ ఫ్రెషనర్, సర్ఫ్ ప్యాకెట్, యాసిడ్ బాటిల్, డోర్‌మ్యాట్, స్క్రాప్ బకెట్, బైక్, రెండు మొబైల్ ఫోన్లు, వాటర్ హీటర్ ఉన్నట్లు సీపీ చెప్పారు. వాటని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.

## ఇలాంటి మర్డర్ ఎప్పుడూ చూడలేదు : రాచకొండ సీపీ

మృతురాలు వెంకటమాధవి హత్యకేసు దర్యాప్తులో ఆధారాలు సేకరించేందుకు సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ఒక మనిషిని ఇంత క్రూరంగా చంపుతారా.? అని నివ్వెర పోయాం. భార్యను ఇంత దారుణంగా హత్యచేసినా, నిందితుడు గురుమూర్తిలో ఇంతా పశ్చాత్తాపం కూడా లేదు. క్షణికావేశంలో జరిగిన హత్య కాదు. పథకం ప్రకారమే హత్య చేశాడు. పోలీసు శాఖ చరిత్రలోనే బహుశా ఇలాంటి దారుణమైన హత్యను ఎప్పుడు చూడలేదు. కేసు వివరాలను వెల్లడించాలంటేనే మాటలు రావట్లేదు. గురుమూర్తి వాంగ్మూలంతో పాటు శాస్త్రీయంగా, సాంకేతికంగా సేకరించిన ఆధారాలతో వెంకటమాధవి హత్యను మిస్సింగ్ కేసు నుంచి మర్డర్ కేసుగా మార్చాం. ఈ కేసు విచారణను వేగవంతంగా పూర్తిచేసి చార్జిషీట్‌ను దాఖలు చేసి నిందితుడికి శిక్ష పడేలా చేస్తామని చెప్పారు.

# పొద్దున హత్య.. సాయంత్రంకల్లా బాడీ మాయం

- మీర్ పేట్ మర్డర్ కేసులో నిందితుడు గురుమూర్తి అరెస్ట్
- మర్డర్ కేసులో టెక్నికల్, సైంటిఫిక్ ఆధారాలు సేకరించిన పోలీసులు
- కేసులో త్వరలోనే నేరం రుజువవుతుందని వెల్లడి



నిందితుడిని మీడియా ముందు హాజరుపర్చి కేసు వివరాలు వెల్లడిస్తున్న రాచకొండ సీపీ సుధీర్ బాబు

**ఎల్బీనగర్, వెలుగు:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మీర్ పేట్ హత్య కేసులో నిందితుడు గురుమూర్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. చిన్న చిన్న గొడవల కారణంగానే తన భార్య పుట్ట వెంకటమాధవిని నిందితుడు ముందస్తు ప్లాన్ ప్రకారం హత్య చేశాడని పోలీసులు తేల్చారు. హత్య అనంతరం శిక్ష పడకుండా ఉండేలా ఆధారాలు దొరకకుండ చేయాలనే తన భార్య డెడ్ బాడీని ముక్కలు ముక్కలుగా చేసి డిస్పోజ్ చేసినట్టు గుర్తించారు. కేసు వివరాలను రాచకొండ సీపీ సుధీర్ బాబు మీడియాకు మంగళవారం వెల్లడించారు. ఏపీలోని ప్రకాశం జిల్లా జేపీ చెరువుకు చెందిన పుట్ట గురుమూర్తి(39)కి, అదే ప్రాంతానికి చెందిన వెంకటమాధవి(35)కి 13 ఏండ్ల క్రితం పెండ్లి జరిగింది. వీరికి కొడుకు(12), కూతురు(10) ఉన్నారు. ఆర్మీలో 15 ఏండ్లు జవాన్ గా పని చేసి, రిటైర్ అయిన గురుమూర్తి హైదరాబాద్ మీర్ పేట్ పరిధిలోని జిల్లెలగూడ న్యూ వేంకటేశ్వర కాలనీలో భార్యా పిల్లలతో కలిసి అద్దె ఇంట్లో ఉంటున్నాడు. స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ ద్వారా డీఆర్ డీఎల్ లో ఓ గార్డుగా పని చేస్తున్నాడు. అయితే, కొంతకాలంగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. దీంతో తన భార్యను హతమార్చాలని గురుమూర్తి భావించాడు. ఈ నేపథ్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా 14వ తేదీన బడంగ్ పేట్ లోని బంధువుల ఇంటికి గురుమూర్తి, ఆయన భార్య, పిల్లలు వెళ్లారు. తిరిగి 15వ తేదీ రాత్రి భార్యాభర్తలు మాత్రమే తిరిగి ఇంటికి వచ్చారు. అప్పటికే ప్లాన్ వేసుకున్న గురుమూర్తి.. 16వ తేదీన ఉదయం 6 గంటలకు లేవగానే భార్యతో అకారణంగా గొడవకు దిగి, ఆమెపై దాడి చేశాడు. గోడకు బలంగా బాదడంతో తలకు తీవ్ర గాయమై ఆమె చనిపోయింది.

**పది గంటల్లోనే డెడ్ బాడీ డిస్పోజ్..**

వెంకటమాధవి డెడ్ బాడీని ఎలాంటి ఆధారాలు లేకుండా మాయం చేసి, కేసును డైవర్ట్ చేయాలని గురుమూర్తి భావించాడు. ఒకవేళ పోలీసులు హత్య అని గుర్తించినా.. ఆధారాలు దొరకకుండా డెడ్ బాడీని డిస్పోజ్ చేయాలని అనుకున్నాడు. ముందుగా డెడ్ బాడీని బాత్ రూంలోకి తీసుకెళ్లాడు. కండ్లు, ఆ తర్వాత చేతులు, మెడ వేరు చేశాడు. ఎముకల నుంచి మాంసం కోశాడు. తర్వాత మాంసం ముద్దలను చిన్న చిన్న ముక్కలుగా చేసి బకెట్ లో వేసి హీటర్ పెట్టి బాయిల్ చేశాడు. ఆ నీటిని టాయిలెట్ కుండీలో వేసి ఫ్లష్ చేశాడు. తర్వాత మాంసం ముక్కలను స్టవ్ పై కాలుస్తూ బొగ్గుగా మార్చాడు. ఆ బొగ్గు ముక్కలను కూడా టాయిలెట్ లో వేసి ఫ్లష్ చేశాడు. తర్వాత ఎముకలను రోలు, రోకలితో దంచి పిండిగా మార్చి, పక్కకు పెట్టాడు. అనంతరం రూమ్ ను డిటర్జెంట్, ఫినాయిల్, యాసిడ్ తో క్లీన్ చేశాడు. ఆ తర్వాత ఎముకల పిండిని బకెట్ లో తీసుకుపోయి జిల్లెలగూడ సందె చెరువులో కలిపేశాడు. ఉదయం 8 గంటలకు భార్యను హత్య చేసిన గురుమూర్తి.. సాయంత్రం 6 గంటలకల్లా పది గంటల్లోనే డెడ్ బాడీని డిస్పోజ్ చేశాడని పోలీసులు వెల్లడించారు.

## అమాయకుడిలా మిస్సింగ్ కంప్లయింట్..

చెరువులో ఎముకల పొడిని కలిపిన గురుమూర్తి నేరుగా బడంగ్ పేట్ కు వెళ్లి తన పిల్లలను ఇంటికి తీసుకొచ్చాడు. ఇంటికి రాగానే ఏదో స్మెల్ వస్తుందని పిల్లలు అడిగితే సర్ది చెప్పాడు. అమ్మ ఎక్కడని అడిగితే.. ఇంట్లో నుంచి వెళ్లిపోయిందన్నాడు. వెంకటమాధవి కోసం పేరెంట్స్ కాల్ చేయగా.. కనిపించడం లేదన్నాడు. తర్వాత అమాయకుడిలా అత్తామామలతో కలిసి పోలీస్ స్టేషన్ కు వెళ్లి మిస్సింగ్ కంప్లయింట్ ఇచ్చాడు. సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించిన పోలీసులు వెంకటమాధవి ఇంటి నుంచి బయటికి వెళ్లనేలేదని గుర్తించారు. అనంతరం గురుమూర్తిని విచారించగా హత్య చేసినట్టు ఒప్పుకున్నాడు. అంతకుముందు తాను హత్య చేసినట్టు మేనమామకు చెప్పిన గురుమూర్తి.. తన భార్య డెడ్ బాడీ ముక్కలను చెరువు పక్కన డస్ట్ బిన్ లో వేశానని.. మున్సిపాలిటీ వాళ్లు చెత్తతోపాటు తీసుకెళ్లారని తప్పుదోవ పట్టించాడు. అయితే, ఈ కేసులో నేరస్తుడికి శిక్ష పడేలా టెక్నికల్, సైంటిఫిక్ ఆధారాలు సేకరించామని సీపీ సుధీర్ బాబు తెలిపారు. నేరం రుజువై, దోషికి శిక్ష పడుతుందన్నారు.

# మీర్‌పేట హత్య కేసులో

# నివ్వెరపోయే నిజాలు



## వెంకటమాధవిని క్రూరంగా చంపిన భర్త

## గురుమూర్తిని అరెస్ట్ చేసి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేసిన పోలీసులు

## వివరాలు వెల్లడించిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు

హైదరాబాద్, జనవరి 28 (క్విక్ టుడే న్యూస్): తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మీర్‌పేట హత్య కేసులో నిందితుడు గురుమూర్తిని పోలీసులు మంగళవారం మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. కేసు వివరాలను రాచకొండ సీపీ సుధీర్‌బాబు వెల్లడించారు. వెంకట మాధవి హత్య కేసు దర్యాప్తులో ఆధారాలు సేకరించేందుకు సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వచ్చిందన్నారు. 'ఒక మనిషిని ఇంత క్రూరంగా చంపుతారా?' అని మేం నివ్వెరపోయామన్నారు. భార్యను ఇంత దారుణంగా చంపిన గురుమూర్తిలో ఎలాంటి పశ్చాత్తాపం కనిపించడం లేదన్నారు.' క్షణికావేశంలో జరిగిన హత్య కాదు.. పథకం ప్రకారమే హత్య చేశాడు. గురుమూర్తి స్వతహాగానే క్రూరుడు' అని సీపీ వివరించారు. 'సంక్రాంతి పండగకు మాధవి, గురుమూర్తి తమ పిల్లల్ని తీసుకుని బంధువుల ఇంటికి వెళ్లారు. 15న పిల్లల్ని బంధువుల ఇంటి వద్దే వదిలేసి వెంకట మాధవి, గురుమూర్తి రాత్రి 10.41 గంటలకు ఇంటికి చేరుకున్నట్లు సీసీటీవీ ఫుటేజ్‌లో గుర్తించాం. 16న ఉదయం 8 గంటలకు ఆమెతో అకారణంగా గొడవ పెట్టుకొని ఘర్షణకు దిగాడు. మాధవి తలను గోడకేసి కొట్టి కిందపడిపోయిన తర్వాత గొంతు నులిమి హతమార్చాడు. ఇంట్లో ఉన్న కత్తితో కాళ్లు, చేతులు, శరీరం, తల నాలుగు భాగాలుగా కట్ చేశాడు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ మృతదేహాన్ని ముక్కలు చేసినట్టు గుర్తించాం. వాటర్ హీటర్‌తో నీళ్లు మరిగించి శరీర భాగాలను ఉడకబెట్టాడు. ఆ తర్వాత వాటిని స్టవ్‌పై పెట్టి కాల్చాడు. రోకలి బండతో ఆ భాగాలను దంచి పొడి చేశాడు. ఆ పొడిని ప్లాస్టిక్ బకెట్‌లో తీసుకెళ్లి జిల్లెలగూడ చెరువులో పోశాడు. ఇంట్లో మొత్తం ఆనవాళ్లు లేకుండా చేసిన తర్వాత బంధువుల ఇంటికి వెళ్లి పిల్లల్ని తీసుకొచ్చాడు' 'అమ్మ ఏది' అని పిల్లలు అడిగితే ఎక్కడికో వెళ్లిందని చెప్పాడు. చంపినట్లు భౌతిక ఆధారాలు లేకుంటే.. కేసు నుంచి తప్పించుకోవచ్చని భావించాడు. పిల్లలు ఉంటే సాక్ష్యం చెబుతారనే అనుమానంతో వారిని బంధువుల ఇంటి వద్దే ఉంచాడు. రెండ్రోజుల తర్వాత మాధవి తల్లిదండ్రులు అడిగితే.. పోలీస్ స్టేషన్‌కు వచ్చి మిస్సింగ్ కేసు పెట్టారు. ఈ విషయాలన్నీ మాధవి మేనమామకు గురుమూర్తి చెప్పాడు. గురుమూర్తి చాలా క్రూరమైన స్వభావం కలిగిన వ్యక్తి. ఆర్మీలో 15 ఏళ్లు పనిచేశాడు. ఒక పథకం ప్రకారమే భార్యను హత్య చేశాడు. సాంకేతిక ఆధారాలు సేకరించాం అని వివరించారు. వెంకటమాధవి హత్య కేసును లోతుగా దర్యాప్తు చేస్తున్నాం. భార్యను కిరాతకంగా చంపడంపై గురుమూర్తిలో కొంచమైనా పశ్చాత్తాపం లేదు. హత్య కేసులో నిందితుడు ఉపయోగించిన స్టవ్, కత్తి, రోలర్, రోలర్ స్టోన్, బకెట్, వాటర్ హీటర్, రూమ్ ఫ్రెషనర్, యాసిడ్ బాటిల్, డోర్ మ్యాట్, స్క్రాప్ బకెట్, సర్ఫ్ ప్యాకెట్, బ్లాక్ కలర్ షర్ట్, మృతురాలి డ్రెస్, రెండు మొబైల్ ఫోన్లు సహా మొత్తం 16 వస్తువులను సీజ్ చేశాం' అని సీపీ సుధీర్‌బాబు తెలిపారు. ఈ క్రమంలో మీర్‌పేట హత్య కేసు నిందితుడు గురుమూర్తిని పోలీసులు అరెస్టు చేశారు. అతడిని ఇంటికి తీసుకెళ్లి సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేశారు. తన భార్య వెంకట మాధవిని గురుమూర్తి కిరాతకంగా హత్య చేసి, మృతదేహాన్ని ముక్కలు, ముక్కలుగా చేసి కుక్కర్‌లో ఉడికించిన సంగతి తెలిసిందే. ఎముకలను కాల్చి బూడిద చేసి చెరువులో పడేశాడు. ఆ తర్వాత ఏమీ తెలియనట్లు ఆమె తల్లి సుబ్బమ్మతో కలిసి జనవరి 16న మీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గురుమూర్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. తానే భార్యను హత్య చేశానని గురుమూర్తి అంగీకరించాడు. గురుమూర్తి చెప్పిన విషయాలపై ఆధారాలు సేకరించిన పోలీసులు తాజాగా అతడిని అరెస్టు చేశారు.

# 8 గంటల్లో శవాన్ని మాయం చేశాడు

- తలపై బలంగా కొట్టి.. గొంతు నులిమి హత్య
- హెక్సా బ్లేడ్‌తో మృతదేహాన్ని ముక్కలుగా కోసి.. బకెట్‌లో హీటర్‌తో ఉడికించి ముద్దగా మార్చాడు
- మాంసపు ముద్దలను, ఎముకలను స్టవ్‌పై కాల్చి.. రోకలితో దంచి పొడి చేసి చెరువులో పారబోశాడు
- మీర్‌పేట హత్య కేసులో నిందితుడు గురుమూర్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు
- ఏ మాత్రం బాధ, పశ్చాత్తాపం లేని నిందితుడు



వివరాలు వెల్లడిస్తున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు, చిత్రంలో నిందితుడు గురుమూర్తి (ముసుగులోని వ్యక్తి)

హైదరాబాద్ సిటీ/కొత్తపేట/సరూర్‌నగర్, జనవరి 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మీర్‌పేట మహిళ వెంకటమాధవి హత్య కేసును రాచకొండ పోలీసులు ఛేదించారు. ఆమెను భర్త గురుమూర్తే అతి కిరాతకంగా చంపి, ముక్కలు చేసి మృతదేహాన్ని మాయం చేసినట్లు తేల్చారు. సాంకేతిక, శాస్త్రీయ ఆధారాలతో గురుమూర్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎల్‌బీ నగర్‌లోని రాచకొండ సీపీ క్యాంపు కార్యాలయంలో డీసీపీ ప్రవీణ్‌కుమార్, ఏసీపీ కాశిరెడ్డితో కలిసి సీపీ సుధీర్‌బాబు మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ కేసు వివరాలు వెల్లడించారు. అతి దారుణానికి ఒడిగట్టిన గురుమూర్తి ముఖంలో కించిత్ కూడా బాధ, పశ్చాత్తాపం కూడా లేవని సీపీ పేర్కొన్నారు. ఈ నెల 16న ఉదయం 8 గంటల సమయంలో గురుమూర్తి, వెంకటమాధవి మధ్య గొడవ జరిగింది. అప్పటికే కుటుంబ తగాదాలతో భార్యపై పగతో రగిలిపోతున్న గురుమూర్తి కోపోద్రిక్తుడై.. ఆమె తలపై చేయితో బలంగా కొట్టి నెట్టేశాడు. దాంతో ఆమె తల గోడకు తగిలి స్పృహ తప్పిపడిపోయింది. తర్వాత ఆమెపై కూర్చొని గొంతు నులిమి చంపేశాడు. ఇద్దరు పిల్లలను అంతకుముందు రోజే బడంగ్‌పేటలోని తన సోదరి ఇంటి దగ్గర దింపి వచ్చారు. భార్య శవాన్ని ఆనవాళ్లు దొరక్కుండా మాయం చేయాలని గురుమూర్తి నిర్ణయించుకున్నాడు. మృతదేహాన్ని బాత్‌రూమ్ వద్దకు తీసుకెళ్లి హెక్సా బ్లేడుతో చేతులు, కాళ్లు, మొండెం, తల భాగాలను వేరు చేశాడు. వాటిని ముక్కలుగా కోసి బకెట్‌లో నీళ్లు పోసి పలు విడతలుగా హీటర్‌తో వేడి చేసి ముద్దగా మార్చాడు. ముద్దగా మారిన శరీర భాగాలను, ఎముకలను శుభకార్యాల్లో వాడే స్టవ్‌పై కాల్చాడు. బాగా నల్లగా కాలిన తర్వాత గునపం, రోకలిబండతో దంచి పొడి చేశాడు. ఆ పొడిని బకెట్‌లో వేసుకొని మీర్‌పేట పెద్ద చెరువులో పారేశాడు. ఉదయం 8 గంటలకు భార్యను చంపిన గురుమూర్తి రెండు గంటల పాటు మృతదేహాన్ని మాయం చేయడంపై కసరత్తు చేశాడు. ఉదయం 10 నుంచి సాయంత్రం 6 వరకు అంటే 8 గంటల పాటు ఒక్కడే శవాన్ని మాయం చేశాడు. కిందపడిన చిన్నచిన్న మాంసపు ముక్కలు, రక్తాన్ని బాత్‌రూంలో ఫ్లష్ ద్వారా డ్రైనేజీలోకి పంపాడు. అత్యంత అధునాతనమైన బ్లూరేస్ టెక్నాలజీతో గురుమూర్తి ఇంట్లో కంటికి కనిపించని మాంసపు ఆనవాళ్లను క్లూస్ టీమ్ గుర్తించింది. ఫోరెన్సిక్ ల్యాబొరేటరీలో పరీక్షల ద్వారా అవి వెంకటమాధవివేనని పోలీసులు నిర్ధారించారు.